# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 06 జూన్, 2024 | పేజీలు : 3


## పకడ్బందీగా పట్టభద్రుల కౌంటింగ్



వివరాలు మొయిన్ లో

అడవుల నరికివేత..

# పుడమి తల్లికి అక్షరాల కడుపుకోత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రపంచ పర్యావరణ దినాన్ని పురస్కరించుకొని నల్లగొండలోని జివిఆర్ గెలాక్సీ స్కూల్లో ఇండోర్ మొక్కల పంపిణీ చేసి అదేవిధంగా చెట్లను నాటారు. గ్రీన్ సోషల్ సొసైటీ అధ్యక్షులు ఏనుగుల శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి పేరుతో జరుగుతున్న మానవ కార్యకలాపాలు పర్యావరణా న్ని దారుణంగా దెబ్బతీసాయన్నారు. గత 2000 సంవత్సరం నుంచి ఇండియాలో సుమారు 57 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వృక్ష ఛాయ అదుస్యమైందని గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ తాజా నివేదిక మదింపు చేసింది అని అన్నారు. యం వి ఆర్ గెలాక్సీ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి రావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ ప్రతి సంవత్సరం జూన్ 5వ తారీఖున ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నమన్నారు. మానవ చర్యల వలన పర్యావరణానికి వా తిల్లుతున్నామని అనర్థాల గురించి ప్రజలకు తెలియజేశారు. వర్షిత పర్యావరణ సొసైటీ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకట చారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హరితహారం స్ఫూర్తితో తెలంగాణ వ్యాప్తంగా పది సంవత్సరాల్లో ఏడు శాతం మేర అటవీ విస్తీర్ణ పెరిగిందని గత సంవత్సరం అధికారికంగా ప్రకటించారు. అదే తెలంగాణలో గత ఐదు సంవత్సరాలలో 12 లక్షల చెట్ల నరికివేతకు అనుమతించినట్టు మునుపటి ప్రభుత్వం హైకోర్టులో ప్రమాణ పత్రం సమర్పించింది. ఇదేవిధంగా చెట్లను పెంచి. నరికివేతకు గురి చేస్తే రాను రాను మనం ఎక్కువ కాలుష్యానికి గురికావాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల వెంకటరెడ్డి, వి రాములు, కె శ్రీనివాస్. కె పురుషోత్తం, పి కోటిరెడ్డి, పి విజయ్., బి వెంకట రెడ్డి, ఈ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

# సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణంలోని పెరుమాళ్ల హాస్పిటల్‌లో లయన్స్ క్లబ్ నల్లగొండ, చేతన ఫౌండేషన్ ఖమ్మం, పెరుమాళ్ళ హాస్పిటల్ సంయుక్తముగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ వారిచే ఈ నెల 8, 9 తేదీలలో నిర్వహించే ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షులు లయన్ ఎల్వి కుమార్ అన్నారు. బుధవారం ఉచి క్యాన్సర్ నిర్ధారణకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి వివిధ రూపాలలో ఉంటుందని వాటి ద్వారా ప్రాణహాని కూడా ఉంటుందని అందుకోసం ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్యాన్సర్ లక్షణాలు కనిపించినవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మదన్మోహన్ , కె.వి ప్రసాద్ డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు, రీజినల్ చైర్ పర్సన్ అశోక్ రెడ్డి , రామకృష్ణ , డాక్టర్ వరుణ్ కుమార్ , పిచ్చయ్య , పాల్గొన్నారు.

# కంకరతో తేలి గుంతలమయంగా మారిన రహదారి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులు గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడటంతో పాటు ప్రమాదాల భారినపడుతున్నారు.మండలంలోని హుజూర్‌నగర్ నుండి లక్కవరం గ్రామానికి వెళ్లే రహదారి, గోపాలపురం నుండి బూరుగడ్డ, కరక్కాలయగూడెం వెళ్లే రహదారులు కంకరతేలి గుంతలమయంగా మారాయి.వివిధ పనుల నిమిత్తం ఆయా గ్రామాల నుండి ప్రజలు ద్విచక్రవాహనాలపై నిత్యం వందలమంది ఆయా రహదారుల గుండా ప్రయాణిస్తుంటారు.సంబంధితశాఖ అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చకపోవడం మర్మమత్తు పనులు చేపట్టపోవడంతో వాహనదారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.రాత్రి సమయంలో ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి దాపురించింది. సంబంధితశాఖ అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చకపోవడంతో ద్విచక్రవాహనదారులు, ప్రజలు తాము ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. ఆయా రహదారుల గుండా వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు కూడా ప్రయాణం సాగిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిశాఖ అధికారులు రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసి తమ ఇబ్బందులను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

రహదారులపై గుంతలను వెంటనే పూడ్చివేయాలి షేక్ చాంద్‌పాషా ( లక్కవరం )

మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులపై ఏర్పడిన గుంతలతో వాహనాలపై ప్రయాణం సాగించాలంటే ఇబ్బందులకు గురవుతున్నామని,సంబంధితశాఖ అధికారులు స్పందించి రహదారులపై ఏర్పడిన గుంతల పూడ్చివేతకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు. బుధ వారం మండలంలోని అనం తారం గ్రామంలోని ఆవుల చెరువు ట్యాంక్‌బండ్‌పై ప్రపంచ పర్యావరణ దినో త్సవం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. గతంలో నాటిన మొక్కలను కాపాడుకోవాలని, చనిపోయిన మొక్కల స్థానాల్లో కొత్త మొక్కలు పెట్టాలన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించి మొక్క లకు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జె వెంకటేశ్వర్లు, ఎపిఓ రవి, టిఎ ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బేగం, ఉపాధి హామీ కులీలు, రైతులు పాల్గొన్నారు.

## నీట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థినులు




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశం కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటి ఎంట్రన్స్ టెస్ట్(నీట్) ఫలితాల్లో పట్టణానికి చెందిన విద్యార్థునులు ప్రతిభ చూపారు.యడ్ల గోపయ్యశారద దంపతుల కుమార్తె యడ్ల సాయిది శ్విత 720 మార్కులకు గాను 657 మార్కులు సాధించి 98.97శాతం మార్కులతో ఎస్సీ కేటగిరిలో 491వ ర్యాంకు సాధిం చింది. మడతనపల్లి నరసింహారావునవత దంపతుల కుమార్తె ఉషశ్రీ 720 మార్కులకు గాను 691 మార్కులు సాధించి ఆలిం డియా నీట్‌లో 4876 ర్యాంకు సాధించింది. ఇరువురు విద్యార్థిను లను తల్లిదండ్రులు,బంధువులు, పట్టణ ప్రముఖులు నీట్‌లో ఆలిం డియా ర్యాంకులు సాధించినందుకు అభినందించారు.

## నీట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ

**ప్రజాపక్షం/డిండి;** ప్రభుత్వం ప్రక టించిన నీట్ ఫలితాల్లో డిండి మండలం తౌక్లాపూర్ గ్రామానికి చెందిన బయ్యా రమా వెంకటయ్య దంపతుల కుమారుడు బయ్యా భవానిప్రసాద్ 552 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంక్



138758, సిఏటి ర్యాంక్ 6455 సాధించి ప్రభంజనం సృష్టిం చాడు. పుట్టింది పేదరికంలో అయిన మారుతున్న కాలానికి అనుగు ణంగా జీవితంలో స్థిరపడాలంటే ఉన్నత చదువు ఉద్యోగంతోనే సాధ్యమవుతున్న రోజుల్లో చిన్ననాటినుండి తల్లితండ్రుల కష్టాలను చూసినవాడిగా జీవితంలో సాధించాలనే పట్టుదలతో ఉన్నత విద్య హైదరాబాద్ నవోదయ, గౌలిదొడ్డి గురుకులలో చదివి నీట్ ఫలి తాల్లో మంచి ర్యాంక్ సాధించాడు. భవాని ప్రసాద్ నీట్ ర్యాంక్ సాధించడం పట్ల తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, స్నేహితులు అభినందించారు.

## 'అమ్మ' పాఠశాలలను పరిశీలించిన డిఈఓ

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలను బుధవారం రోజున



జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి సందర్శించారు. పాఠశా లలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. పాఠశాలల పునః ప్రారంభం నాటికి ఆదర్శ పాఠశాలల్లో ఎంపిక చేసిన పను లను పూర్తి అయ్యేలా చూడాలని సంభదిత అధికారులకు సూచిం చారు. అనంతరం పట్టణంలో విద్యార్థుల ఏకరూప దుస్థుల కుట్టు కేంద్రాలను సందర్శించారు. సకాలంలో విద్యార్థులకు దుస్తులు అందేలా త్వరతగతిగా పూర్తి చేయాలని అన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మా, డిఈఈ పంచాయతీ రాజ్ ఏఈ ఆర్ మహేష్, ఏఈ మల్లిఖార్జున్, ఐఈఆర్‌పి బోయ శ్రీనివాస్, సిఆర్‌పి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను రాజకీయ చైతన్యం చేయడమే పిఓడబ్ల్యు లక్ష్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** మహిళలను రాజకీయ చైతన్యం చేయడమే పిఓడబ్ల్యు లక్ష్యమని సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కామ్రేడ్ స్వరూప, సిహెచ్ శిరోమణిలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలు వివక్షత, అణిచివేత, వేధింపులకు గురవుతున్నారని ఈ తరు ణంలో మహిళలు అన్ని రంగాల్లో అవగాహన కలిగి



ఉండాలన్నారు. అసమానతలు తొలగి బానిసత్వం, పితృ స్వామ్యం పురుషాధిక్యం లేని సమాజం, మహిళలకు సమాన హక్కులు సాధించే వరకు మహిళలు పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలను రాజకీయ చైతన్యం, హక్కు లపై మహిళలు పోరాడే విధంగా జిల్లా కేంద్రంలో జూన్ 2,3 తేదీల్లో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, శిక్షణ తరగ తులకు హాజరైన మహిళలకు ఉద్యమాభివనందనలు తెలి పారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ, రాష్ట్ర నాయకురాలు కొత్తపల్లి రేణుక, శోభ, జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, ఐతరాజు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గాజాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండిం చాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు పి మహేష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీన ప్రజల జాతి ఆకాంక్షను అణచివేస్తూ పాలస్తీనాపై బాంబు, వైమానిక దాడులు చేస్తూ మారణహోమం సృష్టిస్తుందన్నారు. ఈ దురాక్రమిత దాడుల్లో హాస్పిటల్స్, పాఠశాలలు, కళాశా లలు, లైబ్రరీలు, విద్యవిద్యాలయాలు, బాంబుల దాడిలో ధ్వంసమై శిథిలాలుగా మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజ్రాయిల్ తమ దాడిని రక్షణ కోసం చేస్తున్నామని సమర్థించుకోవడం ప్రపంచ శాంతిని



ధ్వంసం చేయడమే అన్నారు. గాజా ప్రజలు చేస్తున్న జాతి పోరాటానికి ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబో యిన కిరణ్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, జిల్లా నాయకులు ఎస్‌కె రహీం, వీరబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలను సీజ్‌చేశారు... మరిచారు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** పట్టణంలోని కృష్ణమానస కాలనీలో నాలుగు రోజుల క్రితం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్య పుస్తకాలను అమ్ముతున్న చైతన్య స్కూల్‌కు సంబంధించిన దంప్‌ను డీఈవో ఆదేశాల మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులు సీజ్ చేసి మరిచిపోయారని సామాజిక కార్యకర్తలు సరి కొండ రుషికేశ్వర్‌రాజు ఆరోపించారు. బుధ వారం సీజ్ చేసిన పుస్తకాల ఇంటి వద్ద ప్లకార్డు లతో నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. సీజ్‌చేసిన పుస్తకాలుఏ చైతన్య స్కూల్‌వి కాక



పోతే పేద విద్యార్థులకు ఉచితంగా పంచాలని, ఒకవేళా ఆ పుస్తకాలు చైతన్య స్కూల్‌వే అని నిరూపిస్తే ఈ సంవత్సరం స్కూల్ విద్యార్థులందరికి ఉచితంగా అందించాలన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలను అమ్ముతున్న చైతన్య స్కూల్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిలుముల కొండలు, దేవులపల్లి కార్తీక్‌రాజు, ఉప్పతల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల కేంద్రం లోని ఫర్టిలైజర్ దుకాణాలను బుధ వారం మండల వ్యవసాయ అధికారి కేతావత్ లక్పతి నాయక్ ఆధ్వ ర్యంలో తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్క డీలర్ దుకాణాల యందు ధరల సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని, రిజిస్టర్ స్టాక్ తప్పకుండా నమోదు చేయాలని,



విత్తనాలను ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కవ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విత్త నాలు విక్రయించిన రైతుల నుండి సంతకాలు తీసుకొని రషీదు ఇవ్వాలని అన్నారు. రైతులకు ఎక్కడైన విత్తనాలు నాసికరం అనిపిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**ప్రజాపక్షం/నాంపల్లి;** భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిర ణ్‌కుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్త లకు మండల ప్రజలకు పేరుపేరున ధన్యవా దాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు కత్తి రవీందర్‌రెడ్డి.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎండను సైతం లెక్క చేయకుండా తిరిగి పార్టీ గెలుపు కోసం కృషి చేయడం జరిగిందని దీని ఫలితమే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ రావడం సంతోషకరమని ఆయన అన్నారు.

## స్నేహితున్ని జ్ఞాపకార్థం యాచకులకు అన్నదానం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తమ చిన్న నాటి స్నేహితుడు బాణోతు గోపి గత ఏప్రిల్ 30న అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన జయంతి సందర్భంగా చిన్ననాటి మిత్రులు బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ సమీపంలో యాచకులకు అన్నదానం నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆటోలో తిరుగుతూ స్వంత ఖర్చులతో ఆకలితో ఉన్న వారి గడుపు నింపడాన్ని చూసిన పలువురు ఆ యువకులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో సాత్విక్, అక్షయ్, చిన్న, చరణ్, సాగర చరణ్, సూర్య, రోహిత్ తదితరులు ఉన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** మురుగు కాల్వలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘ టన జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో బుధ వారం చోటు చేసుకుంది. మురుగు కాల్వలో పడి ఉన్న శవాన్ని చూసి తొలుత గుర్తు తెలియని వ్యక్తిగా భావించిన స్థాని కులు, పోలీసులు జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్‌కు పూత శ్రీను అలియాస్ చిరంజీవిగా గుర్తించారు. శ్రీను రోజువారి పెయింటర్‌గా కూలీ పని చేస్తున్నాడు. ప్రమాద వశాత్తు మురుగు కాల్వలో పడి చనియాడా లేదా గోడవ జరిగి ఎవరైన కాల్వలో పడేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికులు పోలీసు లకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆసు పత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యా దుతో కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వృద్ధులకు బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విశ్వాస పరి చర్య ప్రార్థన మందిరం ఛైర్మన్, సామాజిక వేత్త ధీరావత్ హన్యానాయక్ వృద్ధులకు బుధవారం బియ్యం, నిత్యావసర సరుకు లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘసంస్కర్తలు మహాత్మ జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే, మదర్ థెరిస్సాలను ఆదర్శంగా తీసుకోని సమాజసేవకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్స వాన్ని పురస్కరించుకోని యాచకులకు, వృద్ధులకు, వికలాంగులకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వెంకన్న, రాజయ్య, సాంబయ్య, శ్రీలత, రమా బాయి తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్‌పై పర్యావరణ దినోత్సవం సందర్భంగా హరిత హారం ఇంచార్జీ వసీం, వసుందరలతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. వీరివిగా మొక్కలు నాటడంతోనే వాతావరణ సమతుల్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని మహిళ మృతి



**ప్రజాపక్షం/చివ్వెంల:** గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని ఐలాపురం స్టేజీ వద్ద బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగించే మహిళ (50) ఐలాపురం స్టేజీవద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కాళ్లు, చేతులు విరగడంతో పాటు పలు చోట్ల బలమైన గాయాలై అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలు సుమారు 5 అడుగుల ఎత్తు, చామనచాయ, కాషాయం రంగుచీరపై తెలుపు రంగు ఫుల్ డిజన్, గ్రీన్ కలర్ జాకిట్, పింకు కలర్ లంగా ధరించి ఉందని చెప్పారు. ఎవరికైన ఈ మహిళ వివరాలు తెలిస్తే 8712686031ను సంప్రదించాలని పోలీసులు కోరారు. త

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డాక్టర్ మల్లెల వందన అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరు తగ్గించుకోవాలని సూచించారు. మానవ జాతి మనుగడకు మూలమైన చెట్లను సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ మాలోతు బిచ్చు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలుష్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం : మున్సిపల్ కమిషనర్



**ప్రజాపక్షం /నందికొండ :** మానవ తప్పిదాల కారణంగా కాలుష్యం పెరిగి భూమికి పెను ప్రమాదం జరిగే అవకాశముందని, పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సంవ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని, పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న జనాభా, ఏర్పడుతున్న వాయు కాలుష్యం, అడవుల నిర్మూలన, ఇతర ప్రధాన పర్యావరణ సమస్యలపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అందుకు ప్రతిఒక్కరూ కనీసం ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని వారు కోరారు. ఆ తరువాత కౌన్సిలర్ ముఖ్య సలహాదారుడు రామావత్ మోహన్ నాయక్, కౌన్సిలర్ మంగతా నాయక్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వార్డు అధికారులు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ సమిష్టి బాధ్యత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకమని, ఈ అంశంలో అందరూ సమిష్టి బాధ్యత వహించాలని భారత ఆహార సంస్థ నల్లగొండ డివిజనల్ మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పచ్చదనాన్ని పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఇబ్బడి ముబ్బడిగా వాడుతున్న రసాయన ఎరువుల వల్ల భూసారం గణనీయంగా తగ్గి, మృత్తికా క్రమక్షయం జరిగి, లోతట్టు ప్రాంతాల్లో వరదలు వంటి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని, వాటి నివారణకు ప్రతి పౌరుడు తన వంతుగా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఆ విషయంలో సంస్థ కృషిని తెలియజేస్తూ, భారత ఆహార సంస్థ గోదాముల్లో పచ్చదనాన్ని నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ, పరిరక్షిస్తున్నమని ఆయన తెలిపారు. అంతేగాక, సంస్థ కార్యకలాపాల్లో ఆకుపచ్చ పాదముద్ర ను పెంచేందుకు సంస్థ లో పూల బొకెలకు బదులు మొక్కల పంపిణీని , చిరు ధాన్యాలు ఉత్పత్తులను పెంపొందిస్తున్నమని ఆయన వివరించారు. కార్యక్రమంలో సంస్థ ఉన్నతాధికారులు రఘుపతి, కె ఎన్ కె ప్రసాద్ , ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న పెండింగ్ బకాయిలపై ధర్నా



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని, కేందర్రంలోని మోడీ ప్రభుత్వం నీరుగారిచి నిర్వీర్యం చేస్తుందని చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు. సోమవారం పెండింగ్ బకాయిలు చెల్లించాలి ఉపాధి హామీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పిస్తూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 600 రూపాయలు దిన కూలి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నార్కట్ పల్లి ఏపీఓకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ను బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా నారి ఐలయ్య మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టానికి నిధులు కుదించి క్రమేపీ చట్టం లేకుండా చేస్తున్నాడని మోడీ విధానాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని తెలిపారు.వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో పని దినాలు తగ్గిపోయాయని గ్రామీణ ప్రాంతంలో ఉన్న కార్మికులు ఉపాధి పై ఆధారపడి జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర బడ్జెట్లో 15 నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామీణ వైద్యులపై దాడిని అరికట్టాలి



**ప్రజా పక్షం/ శాలిగౌరారం:** గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడిని అరికట్టి ప్రభుత్వపరంగా చట్టబద్ధత కల్పించాలని జిల్లా గ్రామీణ సీనియర్ వైద్యుడు వీపూరి పరాంకుశం అన్నారు. అనేక సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామీణ వైద్యులు ఐఎంఏ డాక్టర్ల దగ్గర ఐదు, ఆరు సంవత్సరాలు శిక్షణ తీసుకొని వైద్య సౌకర్యంలేని మారుమూల గ్రామాలలో రాత్రనక, పగలనక తిరిగి ప్రథమ చికిత్సలు అందిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ వైద్యుల గౌరవ అధ్యక్షులు దునక వెంకన్న , బండారు ధనుంజయ,మండల అధ్యక్షుడు మాధు వెంకన్న, ఉపాధ్యక్షుడు మహేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ అశోక్, ప్రధాన కార్యదర్శి నరసింహ చారి, కోశాధికారి వెంకట్ నర్సయ్యతో పాటు శీలం శంకర్, దామెర శ్రీను, దొరకొండ అంజయ్య పాల్గొన్నారు.

## సబ్సిడీపై జిలుగు విత్తనాలు పంపిణీ



**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సబ్సీడిపై జిలుగు విత్తనాలను రైతులకు బుధవారం పంపిణీ చేశారు. మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి మండల తహసీల్ధార్, మండల వ్యవసాయాకారిణితో కలసి పుల్లారెడ్డి సీడ్స్ దుకాణంలో స్టాక్ బుక్స్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని దుకాణ యజమానికి సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బత్తిని



**ప్రజాపక్షం/ఆత్మకూర్ :** ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జన్మదినం సందర్భంగా మండల ఓబీసీ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదాపూర్ గ్రామం మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన ఐలయ్య చదువుకునే వయసులోనే రాజకీయాల పట్ల ఆకర్షితుడన్నారు. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ వారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి మంత్రి పదవి దక్కాలని ఆయన కోరారు.

## తాడిచెట్టు నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామానికి చెందిన జువ్వగాని కిష్టయ్య తండ్రి రాములు(50) ఉదయం తాటి చెట్టు పై నుండి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. ప్రభుత్వపరంగా రావలసిన ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయవలసిందిగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు, రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి పలుసం స్వామి ,రెడ్ల రేపాక గ్రామ అధ్యక్షుడు జువ్వగాని స్వామి ఎక్సైజ్ అధికారులను కోరారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని డిఆర్డీఓ కృష్ణన్ తెలిపారు. తుర్కపల్లి మండలంలోని తిరుమలపూర్ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మోడికొండోని గుట్ట ప్రాంతంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరు బాధ్యతతో మెలగాలని ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతూ రోజుకు రూ.300 రావాలంటే కొలతల ప్రకారం పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ నర్సయ్య, ఈసీ యశోద, టిఏ బాస్కర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, షేక్ హుస్సేన్, కూలీలు పాల్గొన్నారు.

## అంజనీ సిమెంట్ పరిశ్రమకు గ్రామపంచాయతీ అధికారులు నోటీసులు జారీ

**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండల కేంద్రంలోని అంజనీసిమెంట్ పరిశ్రమ ట్యాక్స్ ఎగవేతలో భాగంగా మండల పంచాయతీ అధికారి గ్రామపంచాయతీ అధికారులతో కలసి ఫ్యాక్టరీ లేబర్‌కాలనీ, సీతా మెమోరియల్ స్కూల్‌కు సంబంధించిన పత్రాలు గురించి నోటీసులు జారీ చేస్తూ వాటికి సంబంధించిన డాక్యుమెంట్స్, బ్లూ ప్రింట్ పూర్తి సమాచారాన్ని గ్రామపంచాయతీకి ఏడు రోజులోగా సమర్పించాలని సంబంధింత అధికారులు 10 రోజులు క్రితం నోటీసులు జారీచేశారు. కాగా సీతా మెమోరియల్ స్కూల్‌కు సంబంధించి స్కూల్ బిల్డింగ్ కొలతలు తేడా ఉన్నందున కొలతలు కొలిచేందుకు గ్రామపంచాయతీ అధికారులకు సహకరించాలని ఫ్యాక్టరీ యజమాన్యాన్ని కోరారు.ఇదంతా జరుగుతండగానే పైరవీ దారుల నుంచి అధికారులకు ఫోన్లు మొదలయ్యాయి. అసలు విచారణ పూర్తిగా జరుగుతుందా లేదా అన్న అనుమానం కలిగేలా ఉందని చింతలపాలెం గ్రామప్రజలు అంటున్నారు. నోటీసులకు సమాధానం వారం రోజుల్లో రాకపోతే తరువాత నోటీస్ ఎప్పుడు? అది కూడా పైరవీ దారుల ఫోన్‌తో ఆగిపోయిందా?